సాక్షి

సాహిత్య, సంగీత స్రష్ట రామరాజ భూషణుడు

భవానీపురం(విజయవాడపశ్చిమ): సాహిత్యంలోనే కాకుండా సంగీతంలోనూ ప్రావీణ్యం గల రామరాజ భూషణుడు (భట్టుమూర్తి) సాహిత్య. సంగీత స్రష్ట అని విజయవాడ సెంట్రల్. పశ్చిమ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు. వెలంపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శ్రీరామరాజ భూషణ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ 40వ వార్షికోత్సవం సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రాంగణంలో నిర్మించిన రామరాజ భూషణుని విగ్రహాన్ని ఆదివారం ఏపీ భట్టరాజు కార్పొరేషన్ చైర్‌పర్సన్ కూరపాటి గీతాంజలి దేవి ఆవిష్కరించారు. అనంతరం కళాక్షేత్రం ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్లాది. వెలంపల్లి పాల్గొని మాట్లాడారు. భట్టరాజు సామాజికవర్గానికి చెందిన మెరిట్. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తూ ప్రోత్సహిస్తున్న ట్రస్ట్ చైర్మన్ కూరపాటి కోటంరాజు అభినందనీయులన్నారు. అదే విధంగా సంఘసేవకులు. సాహితీవేత్తలు. కళాకారులు. విద్యావేత్తలను గౌరవించి సత్కరించటంతో పాటు పారితోషికాలు ప్రదానం చేస్తూ సమాజంలో మంచి విద్య. సాంస్కృతిక, సేవ ట్రస్ట్‌గా ప్రసిద్ధి చెందిందన్నారు. సినీ గేయ రచయిత రసరాజు మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన అష్టదిగ్గజ కవుల్లో ప్రత్యేక పాత్రను పోషించటంతో పాటు అనేక గ్రంథాలను రచించిన రామరాజ భూషణుడు చిరస్మరణీయుడన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ రామరాజ భూషణునిగా ప్రసిద్ధి చెందిన భట్టుమూర్తి శ్రీకృష్ణదేవరాయల అల్లుడు అళియ రామరాయల ఆస్థానానికి ఆభరణంమాదిరిగా ఉండటం వలన ఆయనకు రామరాజ భూషణుడిగా పేరు వచ్చిందని గుర్తు చేశారు. ఆయన 16వ శతాబ్దానికి చెందిన తెలుగు కవి. సంగీత విద్వాంసుడని పేర్కొన్నారు.



విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే విష్ణు, గీతాంజలి దేవి, కోటంరాజు తదితరులు

స్కాలర్‌షిప్‌ల అందజేత..

కార్యక్రమ నిర్వాహకులు. శ్రీరామరాజ భూషణ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్. ఏపీ భట్టరాజు సంఘం అధ్యక్షుడు కూరపాటి కోటంరాజు మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులకు విద్యను బోధించటంతో పాటు పేద విద్యార్థులకు ఇప్పటి వరకు రూ.30 లక్షల స్కాలర్‌షిప్‌లు అందజేశామన్నారు. కరోనా కష్టకాలంలో పేద విద్యార్థుల ఒక్కో కుటుంబానికి రూ.5 వేలు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా రూ.5 లక్షలు అందించామన్నారు. ట్రస్ట్ ట్రెజరర్ పి.జ యప్రకాష్ రాజు. ఏపీ భట్టరాజు సంఘం మహిళా అధ్యక్షురాలు లోలభట్టు అనసూయ దేవి. జనరల్ సెక్రటరీ భట్టు మనోహర కుమార్. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు పోరంకి శ్రీనివాసరాజు. యువజన సంఘం అధ్యక్షుడు కాసుల రాజా శ్రీధర్ రాజు. ఎల్.శ్రీనివాస రాజు పాల్గొన్నారు.